నిసార్ ఉపగ్రహ ప్రయోగ ఏర్పాట్లు

జీ ఎస్ ఎల్ వీ ఎఫ్ 16 అనుసంధానం, షార్‌ను చేరుకున్న రాకెట్ పరికరాలు

శ్రీహరికోట(తడ), ఏప్రిల్ 26, ప్రభాతవార్త
శ్రీహరి కోట నుండి జూన్ నెలలో ప్రయోగించనున్న నిసార్ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించిన పనులు వేగం పుంజుకున్నాయి. ఈ నాసా ఇస్రో సంయుక్త ప్రయోగం జీఎస్ఎల్‌వీఎఫ్16 రాకెట్ ద్వారా జరుపనున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రామకుప్పంలో పంట పొలాలపై ఏనుగుల దాడులు

రామకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త
రామకుప్పం మండలంలో మరలా ఏనుగులు పంట పొలాలపై దాడులు చేశాయి. రామాపురం తాండా గ్రామ శివార్లలో గోవిం దనాయక్ అనే రైతు సాగు చేస్తున్న వరి, రాగి పంటను తొక్కి నాశనం చేయడంతో పాటు డ్రిప్ పరికరాలను ధ్వంసం చేశాయి. తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి ఈ ఏనుగులు వచ్చినట్లు రైతులు భావిస్తున్నారు. అటవీ అధికారులు ఏనుగులు పంట పొలాలపై రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అలాగే పంటలు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఏనుగులు ధ్వంసం చేసిన వరి తోట

తిరుమలలో మరింత అలర్ట్

-కొండంతా తనిఖీలు

తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:
జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడితో తిరుమలక్షేత్రంపై,తిరుపతిలో పోలీసులు మరింత అలర్ట్‌గా ఉన్నాయి. అలిపిరి తనిఖీ కేంద్రంతోబాటు తిరుమల రెండు, మొదటిఘాట్‌రోడ్లులో పలు చోట్ల ,లింకురోడ్డు వద్ద ,తిరుమలలో ఆలయ మాఢవీ ధులు, మేదరమిట్ట, ఔటర్‌రింగురోడ్డు ప్రాంతాల్లో తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ భద్రత సిబ్బంది 24గటంటలూ రోడ్లమీద ఉంటూ ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. కొండంతా జల్లెడపడుతూన్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటన లు జరగకుండా, అనుమానితులను గుర్తించేలా బాంబుడిస్పోజల్ టీమ్స్, పోలీసు జాగిలాలతో తనిఖీలు కొనసాగుతున్నాయి.

జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ః
జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని సమస్య ఉన్న చోట నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు త్రాగునీరు, సాలిడ్ వేస్ట్ లిక్విడ్ మేనేజ్‌మెంట్‌పై మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయని, ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. నీటి సమస్య ఉన్న ప్రదేశాలలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో తప్పకుండా చలివేంద్రాలు ఉండేలా ఏర్పాట్లపై ప్రత్యేక

చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు, సూళ్ళూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, శ్రీకాళహస్తి, మున్సిపల్ కమిషనర్‌లు వెంకటేశ్వర్లు, చిన్నయ్య, పజుల్లా, వెంకట్రామిరెడ్డి, గిరికుమార్, ఈఈ పబ్లిక్ హెల్త్ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల భద్రతే దేశ భద్రత

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరీ

చిత్తూరు రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:
కిశోర బాలికల భద్రతే దేశ భద్రత అని జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డి.వెంకటేశ్వరీ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశభవనంలో శనివారం జిల్లా స్థాయి కిశోర వికాసం-సమ్మర్ స్పెషల్ కార్యాచరణపై మండల స్థాయి, వివిధ శాఖల నుండి హాజరైన నోడల్ అధికారులకు స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ పిడి వెంకటేశ్వరీ మాట్లాడుతూ కిశోర బాలికల సాధికా రితలో భాగంగా వేసవి సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వంచే రూపొం దించబడిన ప్రత్యేక క్యాలెండర్ విడుదల చేస్తూ గ్రామాల్లో వారి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడానికి ఈ రోజు మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలను అడ్డుకట్ట వేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. కిశోర వికాసం కార్యక్రమం బాలికల సాధికారతకు, వారి జీవితాలను మెరుగుపరచడానికి ఒక ముఖ్య మైన అడుగుగా నిలుస్తోందన్నారు. సమావేశంలో రిసోర్స్ పర్సనన్లుగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ దూసరి సుబ్రమణ్యం, ఐరాల ఎంపిడిఓ ధనలక్ష్మి, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి ఇంద్రాణి, జిల్లా ఆర్‌బిఎస్‌కె కో-అర్డినేటర్ డాక్టర్ గిరి, టెక్నికల్ ఎక్స్‌పర్ట్(మెప్మా) వెంకటరమణ, ఐరాల సిడిపిఓ నిర్మల, డిఆర్‌డిఎ నుండి జ్యోతి, మహిళా పోలీసు రేవతి, మండల విద్యాశాఖ అధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్లు, ఎపిఎంలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, మహిళా పోలీసులు, మహిళా శిశు సంక్షేమ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

పంట కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

నాగలాపురం/నారాయణవనం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :
నాగలాపురం మండలం వేంబాగం పంచాయతీ హెచ్‌డి ఎసీ కాలనీ సమీపంలో శ్రీసిటీకి చెందిన ఓ ప్రైవేటు బస్సు పంట పొలాల్లోని కాలువలోకి బస్సు దూసుకెళ్లడంతో బస్సులోకి 30మంది కార్మికులకు గాయాలు ఏర్పడినది. గాయపడ్డ వారిలో 10మంది మాత్రమం తీవ్రగాయాలు ఏర్పడడంతో మెరుగైన వైద్యం కోసం స్థానిక పోలీసులు నగరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్ఐ సునీల్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు నాగలాపురం మండలం వడ్లకుప్పం గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ అరవింద్ నిర్లక్ష్యంగా బస్సును అతివేగంతో నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులను నగరి, నాగలాపురం ఆస్పత్రికి 108 వాహనాల్లో తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య..!

గంగవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సం ఘటన శాంతిపురం మండలం గెసికపల్లెలో శనివారం చోటు చేసుకుంది. గెసికపల్లెకు చెందిన సుబ్రమణ్యం మొదటి భార్య కుమారుడు యోగేష్ మండలంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రభుత్వం ఈ నెల 12న ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది. యోగేష్ మూడు సబ్జక్టులలో ఫెలవ్వడంతో ప్రైవేటు కళాశాల ప్రాంగ ణంలోని హస్టల్‌లోనే ఉంటూ త్వరలో ప్రభుత్వం నిర్వ హించు సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి చదువుకుంటు న్నాడు. తాను పరీక్షలకు బయపడి మనస్థాపానికి గురై హస్టల్‌లోని తన గదిలో ఎవరులేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. యాజమాన్యం స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వ డంతో మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికితరలించికేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నారు.

చల్ల కాలువలో పడి కూలీ మృతి

కుటుంబంలో విషాదం

భర్త మృత దేహం వద్ద విలపిస్తున్న భార్య

కోట,ఏప్రిల్ 26 ప్రభాతవార్త
కోట మండలం తిన్నేలపూడి గ్రామ పంచాయతీలోని చల్ల కాలువలో శనివారం పారిచర్ల సుబ్రమణ్యం (45) పడి మృతి చెందారు. లక్ష్మిక్క కండ్రిగ గ్రామానికి చెందిన సుబ్రమణ్యంతో పాటు మరో ఇద్దరు కూలీ పనులకు వెళ్లారు. పని ముగించుకొని ఇంటికి వేళ్లి క్రమంలో చల్లకాలువలోకి దిగి స్నానం చేసేందకు దిగారు. అక్కడ లోతుయిన గుంటల్లో ఇరుకుని ఊపరిడక సుబ్రమణ్యం అక్కడేక్కడే మృతి చెందారు. ప్రమాదవశాత్తుతో పడి పొడంతో ఈత రాక పోవడంతో బయటకు రాలేక ఒకరు మృతి చెందారని అక్కడ వారు తెలిపారు. కానీ ఇద్దరు మాత్రం ఈత కోట్టుకుని గట్టకు చెరుకోగా సుబ్రమణ్యం మాత్రం మృతి చెందారు. సుమ్రణ్యం నిత్యం కూలీ పనులకు వెళ్లి తన ఇద్దరు బిడ్డలను భార్యను పోషించుకుంటున్నారు. దేవుడా మా ఆయన ఏమి పాపం చేశాడో అంటూ మృతుడు భార్య బోరున విలపించింది.అయితే కుటుంభ పెద్ద దిక్కు మరణించడంతో ఆకుటుంబంలో తీరని విషాదచాయలు అలుముకున్నాయి. ఇక నాన మాకు దిక్కువరు అంటూ కుటుంభ సభ్యులు విలపించడంతో ఒక్క సారిగా అందరి కళ్లల్లో కన్నీళ్ల కారాయి.

ధర్మరాజ స్వామి బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకుంటున్న అలంకరణలు

తడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త తడ మండలం వాటంబేడు కుప్పంలో 10 రోజుల పాటు జరుగుతున్న శ్రీ పంచపాండవ దౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో వివిధ విద్యుత్ అలంకరణలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. తిరునాళ్ళలో రెండవ రోజు శనివారం తమిళనాడుకు చెందిన విఎస్ హరిదాస్ చేత భారత పఠణం జరిగింది. మధ్యాహ్నం హిడింబాసుర వధ, రాత్రి బకాసురవధతో పాటు గ్రామోత్సవం నిర్వహించారు. తెలుగు, తమిళ సినీ కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

వేసవికాలంలో చోరీలపట్ల అప్రమత్తంగా ఉండాలి

వెంకటగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

వేసవికాలంలో చోరీలు ఎక్కువగా జరుగుతుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సిఐ ఏవి రమణ తెలిపారు. వేసవి కాలం కావడంతో అందరూ ఇంటికి తాళం వేసి మిద్దె పైన పడుకుంటున్నారని ఆ సమయంలో చోరీలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. వేసవి సెలవులు ఇవ్వడంతో ఇళ్లకు తాళాలు వేసుకొని ఇదే అదునుగా దొంగలు తాళాలు కొట్టి చోరీలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. తాళాలు వేసి ఊర్లకు వెళుతుంటే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే నిఘావస్తామని తెలిపారు. చోరీలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాలను ప్రతిరోజు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి వాహన దారుడు నిబంధనలు పాటించాలని తెలిపారు.

ఘనంగా శ్రీ సాయి విద్యానికేతన్ వార్షికోత్సవం

గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త గూడూరులోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల ఓజిలి బ్రాంచ్ 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌పిబివిడి విద్యా సంస్థలు, పొదలకూరు డైరెక్టర్ శ్రీ నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలకు దిశా నిర్దేశం చేసే విధంగా ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శివపార్వతి, శ్రీ సాయి విద్యానికేతన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రావణి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయాకర్, పాఠశాల కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసులు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

కోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కోట మండలంలోని విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టిలో వార్షిక క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులకు పలు క్రీడా పోటీలను నిర్వహించారు. అథ్లెటిక్స్ నందు 100,200,400,800,1500,5000 మీటర్లు, లాంగ్ జంప్, హైజంప్ ట్రిపుల్ జంప్, పోటీలను మహిళలకు, పురుషలకు నిర్వహించారు. క్రీడల్లో వాటిబాల్, ,బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, టెబుల్ టెన్నిస్, హ్యాండ్ బాల్, త్రో బాల్ షటిల్ బ్యాట్మింటన్ క్రీడలను నిర్వహించారు. అదే క్రమంలో కళాశాల ఉద్యోగులకు సైతం ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు విజయకుమార్ రెడ్డి చేతుల మీదగా బహుమతులను అంద చేశారు. ఈ వివిధ విభాగాధిపతులు పిడి మల్లికార్జున్ రెడ్డి. రాం కుమార్, శోభరాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీకాలనిలో మౌళికవసతులు కల్పించండి ...ఎమ్మెల్యే

నాయుడుపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త ;

ఎస్టీకాలనిలో నివాసం ఉండే ప్రజలకు కనీస మౌళికవసతులు కల్పించాలని సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ అధికారులను కోరారు. శనివారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో కామెల్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్టీకాలనిలు అభివృద్ధిపై అధికారులతో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ దొరవారిసత్రం మండలంలోని ఎస్టీకాలనీల్లో తాగునీరు, కాలనిఇళ్ళు, సిమెంటురోడ్లు, విధ్యుత్ సౌకర్యం, స్మశాన వాటికలకు రోడ్లు ఏర్పాటుచేసి అభివృద్ధి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో కామెల్‌సంస్థ వ్యవస్థాపకుడు గరిక ఈశ్వరయ్య, ఐటిడిఎ ఎపిఓ వెంకటరమణయ్య, తహసిల్దార్ శైలాకుమారి, ఎస్సై అజయ్‌కుమార్, ఎంపిడిఓ సుదాకర్, హౌసింగ్ ఎఈ, పారెస్టు అధికారులు శీనయ్య, గిరిజన మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మత్స్యకారులు

చిల్లకూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

తమ్మిన పట్నం పంచాయతీలో గుమ్మళ్ళదిబ్బ తెలుగుదేశం పార్టీ మత్స్యకారుల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుకి తీరా ప్రాంత మత్స్యకారుల ఆశాజ్యోతి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ బాణాసంచా స్వీట్లు, పాలాభిషేకంతో హర్షద్వారణాలతో మత్స్యకారులు సంతోషాన్ని తెలిపారు. పదివేల రూపాయలు ఉన్నటువంటి మత్స్యకార భరోసాని ఒక్కసారిగా సిఎం చంద్రబాబు నాయుడు 20,000 చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోట సతీష్ యాదవ్, టీడీపీ తెలుగు యువత అధికార ప్రతినిధి బి. రామయ్య, మత్స్యకార సీనియర్ నాయకులు మేకల వెంకయ్య, తిరుపతి పార్లమెంట్ మత్స్య సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కె. సుబ్రహ్మణ్యం, కె. నాగూర్ బాబు ఎం పోలయ్య, మస్తాన్, పవన్, మౌల, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దు కరెంటు చార్జీలు తగ్గించాలి

గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

గూడూరులోని సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో "మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు" కరెంటు చార్జీలు తగ్గించాలి అనే నినాదాలతో కూడిన స్టిక్కర్లను శనివారం పట్టణంలోని పురవీధులలో ప్రధాన కూడళ్లలో, ఆటోలకు ఇతర వాహనాలకు అంటించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు నాయకులు బి.వి రమణయ్య, ఆటో సంఘం నాయకులు ఎస్.చైతన్య, ఎస్.కె. మున్నా, రఫీ, జమీర్, మురుగ, బి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి - ఎంపీడీవో

వాకాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని స్థానిక విలేకరులతో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మద్యం కుంభకోణంలో వైకాపా అక్రమాలకు అంతేలేదు

– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఎపిలో జరిగిన మద్యం కుంభకోణంలో వైకాపా అక్రమాలకు అంతే లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మద్యాన్ని రద్దు చేస్తామని పేర్కొంటూనే వైకాపా పాలనలో మద్యం ధరలు పెంచారన్నారు. నాసిరకం బ్రాండ్లతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారన్నారు. మొత్తం మద్యం వ్యవస్థనే అప్పటి పెద్దలు తమ గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు. తమకు లంచాలు ఇచ్చే డిస్టలరీల బ్రాండ్లకు అంగీకరిస్తూ జాతీయ, అంతర్జాతీయ మద్యం కంపెనీలను వేధించారన్నారు. లీడింగ్ మద్యం బ్రాండ్లకు కాక లోకల్ మద్యానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పాత బ్రాండ్లకు 127 కోట్ల బకాయిలు పెట్టారన్నారు. మద్యం వ్యాపారంలో అంతులేని అక్రమాలు చేశారన్నారు.

సిఎం చంద్రబాబును కలసిన ఎంపిపి..వైస్ ఎంపిపి

రామకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రామకుప్పం మండల ఎంపిపి, వైస్ఎంపిపిలుగా నూతనంగా ఎన్నికైన సులోచన, వెంకట్రామేగౌడులు సిఎం చంద్రబాబు నాయుడును శనివారం వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సిఎం వారిని అభినందించారు. మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కుటుంబీకులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్తల అంత్యక్రియలకు ఆర్థికసాయం

రామకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రామకుప్పం పంచాయతీ మిట్టపల్లి, తిమ్మసముద్రం గ్రామాలకు చెందిన తెదేపా కార్యకర్తలు రాజన్న, ఝాన్సీలు అనారోగ్యంతో మృతిచెందారు. వీరి అంత్యక్రియల నిమిత్తం పార్టీ తరపున తెదేపా నేతలు పదివేల వంతున ఆర్థికసాయం అందించారు. మృతదేహాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతలు నరసింహులు, వెంకటరమణ, రామలింగారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, టివి రవి, శ్రీనివాసులు, మంజునాథ్ పాల్గొన్నారు

తీవ్ర ఎండలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

చలివేంద్రంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్

శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: తీవ్ర ఎండలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ శనివారం శ్రీరంగరాజుపురం, గంగమ్మ గుడి, పుల్లూరుక్రాస్‌లో పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్, మండల పార్టీ అధ్యక్షులు గంథమనేని జయశంకర్‌నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు చిరంజీవిల ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ ఎపి వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ బిసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యుఎస్ సహకారంతో ఉచిత కుట్టు టైలరింగ్ కార్యక్రమంను ప్రారంభించారు. కొత్తపల్లిమిట్టలో ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ సాయంత్రం సూరిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మోహన్‌మురళీ, తెలుగుదేశం నాయకులు, అధికారులు ప్రభుత్వ విప్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ తహసిల్దారు రవీంద్రబాబు, ఎపిఎం రోజా, ఎపిఓ లలిత, నాయకులు మోహన్‌నాయుడు, హిమాచలపతిరెడ్డి, బాలాజీ నాయుడు, పైనేని మురళీ, హేమాద్రి యాదవ్, చందు, చార్లెస్, గండయ్య, కెఎ రవి, నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటినుంచి గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కుప్పం ఉర్దూ హైస్కూల్‌లో ఈనెల 28వతేది నుంచి జూన్ 6వతేది వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి సత్యవాణి తెలిపారు. ఎనిమిది ఏళ్ల పైబడిన పిల్లలు ఈ శిబిరంకు హాజరుకావచ ్చన్నారు. పిల్లల వివరాలను గూగుల్‌ఫామ్‌లో అందించాలని పిల్లల పేర్ల నమోదుకు ఈనెల 28వతేది చివరి రోజు అని ఆమె తెలిపారు. వివరాలకు 9676124756నెంబరును సంప్రదించాలని కోరారు.

బోయకొండను ప్రసాద్‌లో చేర్చండి

పుంగనూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త నియోజకవర్గంలోని శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకంలో చర్చాలని రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకవర్ కోరారు. న్యూఢిల్లీలో భీమేరకు కేంద్ర మంత్రిని కలిసిన అయ్యప్ప కం మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన శ్రీ శ్రీబోయకొండ గంగమ్మ ఆలయానికి ప్రాథమిక సౌకర్యాలు బస్సుల కల్పన అందించేందుకు ప్రసాద్ పథకంలో చేర్చాలని నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

మండల వైసిపి అధ్యక్షులుగా చెరుకు నాధముని

కల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

పులిచెర్ల మండల వైసీపీ అధ్యక్షులుగా చెరుకు నాదముని రెడ్డిని నియమించారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి విధేయుడుగా అత్యంత సన్నిహితులుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. వైసీపీ అధ్యక్షులుగా నియమించిన తర్వాత నాదముని రెడ్డి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలవగా నాదముని రెడ్డికి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా నాదముని రెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌బికేఆర్‌లో జాతీయ సదస్సు సృజన 2కె25

కోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టిలో సైన్సు అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో మే 9న జాతీయ సదస్సు సృజన 2కే 25 నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్, డాక్టర్, వి. విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఆమేరకు శనివారం కళాశాలలో సదస్సుకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు దేశంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో మొదటి సంవత్సరం బిటెక్ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈసదస్సులో గణిత, భౌతిక ,రసాయన శాస్త్రాలు అను వార్ధనాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితుల అధ్యయనం గురించి కమ్యూనికేషన్ స్కిల్స్ సంబంధించి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు ఇవ్వం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా డాక్టర్. బి. రాధాకృష్ణ వ్యహరిస్తారని సైన్సు అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్. చింతా రవీంద్రారెడ్డి తెలిపారు.

తెలంగాణలో సదుం మండల వాసి ప్రతిభ

సదుం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

సదుం మండలానికి చెందిన ఒక ప్రొఫెసర్ తెలంగాణలో ప్రతిభ కనబరిచిన సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గొంగివారిపల్లి పంచాయతీ పొట్టి వారి పల్లెకు చెందిన పి సురేందర్ రెడ్డి కుమారుడు ప్రొఫెసర్ డాక్టర్ పల్లెల దిలీప్ రెడ్డి హైదరాబాద్ నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆయన పోలియో వ్యాధితో ఇబ్బంది పడినా పలు రకాలైన పరిశోధనలు చేసి ఉన్నత స్థానానికి చేరారు. ఇందులో భాగంగా అందులకు ఉపయోగపడే డాక్యుమెంట్ స్కానర్ను మరింతగా మెరుగుపరిచి దానితో ఈ బుక్‌ను బ్రెయిలీ పాఠ్య రూపాలలో డాక్యుమెంట్స్ తయారీ అనే అంశంపై మూడేళ్ల పరిశోధనకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల 47 లక్షల రూపాయలు మంజూరు చేసింది. దీంతోపాటు ఆయన ఇప్పటివరకు చిత్తూరు జిల్లాలో సైబర్ భద్రతపై అవగాహన అన్వేషణ అనే అంశంపై పరిశోధనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అదేవిధంగా ఎం.హెచ్ ఎంఈలో కొత్తగా చిన్న తరహా పరిశ్రమల ప్రాజెక్టు పరిశోధనకు 15 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేసింది. ప్రాజెక్టులకు పరిశోధనలకు దరఖాస్తులు చేయడానికి అవసరమైన సహకారాన్ని కాలేజీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం మోహన్ అందజేశారు. ఇటీవల దిలీప్ రెడ్డిని కాలేజీ యాజమాన్యం సన్మానించింది. ఆయన సేవలను కళాశాల చైర్మన్ నరసింహారెడ్డి కొనియాడారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

సదుం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, రోటరీ క్లబ్ వారి సహకారంతో సదంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ప్రతినిధి కుంచే లక్ష్మిపతి తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ఈ శిబిరం ప్రారంభం అవుతుందని కంటి జబ్బులు ఉన్నవారు హాజరుకావాలని కోరారు. ఆపరేషన్ కొరకు ఎంపికైన వారిని అదే రోజు మధ్యాహ్నం ఉచితంగా తిరుపతి అరవింద కంటి హాస్పిటల్‌కి తీసుకుపోయి ఆపరేషన్ చేసిన తర్వాత తిరిగి సదంలో వారిని విడిచిపెడతారని ఆయన చెప్పారు.

ఉరుషే షరీఫ్ పోస్టర్లు ఆవిష్కరణ

చౌడేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ దాదేపల్లిలో మే 9, 10తేదీల్లో ఉరుషే షరీఫ్‌ను నిర్వహించనున్నారు. ఈమేరకు శనివారం మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డిచే పోస్టర్లను ఆవిష్కరించారు. యేటా గ్రామంలో ఉరుషే షరీఫ్‌ను ప్రతిష్టాత్మకంగా జరుగుతుందనీ, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ముస్లిం మత పెద్దలు కోరారు. నాయకులు హమీద్‌ఖాన్, ఘని, మత పెద్దలు పాల్గొన్నారు.

నాగభూషణరెడ్డికి అభినందనల వెల్లువ

చౌడేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండల వైకాపా అధ్యక్షుడుగా నియమితులైన గౌడప్పగారి నాగభూషణరెడ్డిని పలువురు వైకాపా నాయకులు అభినందించారు. మండలంలోని పలు ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నూతనంగా మండల వైకాపా బాధ్యతలు చేపట్టిన ఆయనకు పూల మాలలేసి ఘనంగా సత్కరించారు. బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, నారాయణరెడ్డి, తదితరులు నాగభూషణరెడ్డిని సత్కరించిన వారిలో వున్నారు.

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

– కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

నియోజకవర్గ స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 28వతేదిన రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఆరోజు కుప్పం మండల కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఉన్న నేపథ్యంలో కార్యక్రమం రద్దు చేశామన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

పది లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) కింద మంజూరైన పది లక్షల రూపాయల చెక్కులను శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు న్నారన్నారు. ఎన్నో కుటుంబాలను ఆదుకుంటున్న సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న మేలును మరచిపోమని లబ్దిదారులు ఈసందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, సర్పంచ్ రవి, నేతలు రామచంద్ర, సంజీవి, చంద్ర, పువి, శివ, నరసింహులు, జనార్ధన్, తిరుపతి, శ్రీనివాసులు, పుల్లయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర పైలట్‌ప్రాజెక్టుగా రాళ్లబూదుగూరు పంచాయతీ

శాంతిపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా చేసేందుకు రాళ్లబూదుగూరు పంచాయతీని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని ఎంపిడిఓ పిఆర్ కుమార్ తెలిపారు. ఈ పంచాయతీకి ప్రభుత్వం ద్వారా ఇ-ఆటోలను చెత్తసేకరణకు కేటాయించామన్నారు. ఇ- ఆటోల ద్వారా ఇంటింటినుంచి చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. ముమ్ముందు అన్ని పంచాయతీలకు ఇ-ఆటోలు ప్రభుత ్వం సరఫరా చేస్తుందన్నారు. ఇఒపిఆర్‌డి రవినాయక్, కార్యదర్శి స్వాతి, సర్పంచ్ లక్ష్మి మురుగేష్, నేతలు మణి, జయరాజ్, వాజిద్, గోపి పాల్గొన్నారు.

'వార్త' ప్రభావం

రోడ్డుసైడ్ ఆక్రమణలు తొలగింపు

తిరుపతిరూరల్, ఎప్రిల్26 ప్రభాతవార్త: అవిలాల గ్రామ లెక్కదాఖల సర్వేనెంబర్ 18లో రాయల చెఱువు రోడ్డులో ఏర్పాటు చేసిన అక్రమణలను శనివారం రెవెన్యూ అధికారులు తొలగించారు. రోడ్డు ఆక్రమణలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం వార్త దినపత్రికలో 'దర్జాగా రోడ్డుసైడ్ ఆక్రమ నిర్మాణాలు' అనే వార్త ప్రచురితమైన విషయం తెల్సిందే. తిరుపతిరూరల్ తహశీల్దార్ రామాంజుల

మఠం స్థలం ఆక్రమిస్తే శిక్షార్హులు

తిరుపతిరూరల్, ఎప్రిల్26 ప్రభాతవార్త: తిరుపతి అర్బన్ సర్వేనెంబర్ 266/3ఎలో ఉన్న మఠం స్థలం ఆక్రమిస్తే చర్యలు తప్పవని శ్రీహథీరాంజీ మఠం ఫిట్ పర్సన్ హెచ్చరించారు. శనివారం రాస్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న మఠం స్థలాన్ని ఆక్రమణపై మఠం అధికారులు సీరియస్ అయ్యారు. మఠం అధికారులు ఏర్పాటు చేసిన ప్రహారీ గోడను తొలగించి, దారి ఏర్పాటు చేసుకున్నవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గోవిందరెడ్డిపల్లెలో మైనర్ బాలిక అదృశ్యం

తవణంపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మైనర్ బాలిక అదృశ్యమైన సంఘటన మండలంలోని గోవిందరెడ్డిపల్లెలో గురువారం రాత్రి జరిగింది. సంఘటనకు సంభందించి స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలోవున్నాయి. మండలంలోని గోవిందరెడ్డిపల్లెకు చెందిన సుమారు 14 ఏళ్ళు వయస్సు కలిగిన బాలిక పదవ తరగతి పరీక్షలు రాసి ఇంటి వద్దనే వుంటోంది. ఈనేపథ్యంలో గురువారం రాత్రి సుమారు 2 గంటలకు ఇంటిలో లేచి చూడగా ఆబాలిక కన్పించలేదని బాలిక తల్లి హేమావతి శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుట్టు పక్కల వెతికినా కన్పించకపోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెల్పిపారు.

వితంతు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోండి: ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అర్హత కల్గిన వితంతువులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని శనివారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రభుత్వం వితంతు పెన్షన్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. మే నెల 1వ తేది నుంచి పెన్షన్లు అందజేస్తున్నారని వివరించారు. 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు పెన్షన్లు కోల్పోయిన వారు అర్హులుగా వివరించారు. అర్హులైన మహిళలు భర్త మరణ ధృవీకరణ పత్రంతో పాటు వారి ఆధార్ కార్డు తదితర వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో అందించాలని వివరించారు.

ప్రతి ఒక్క మహిళ స్కాట్స్‌లో చేరాలి - ఏఎంవో

తిరుపతి డివిజన్

వన్య ప్రాణాలను హరిస్తున్నారు!రక్షణ కల్పించండి!!

శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని పలు గ్రామాల్లో వన్యప్రాణుల ప్రాణాలతో కొందరు స్వార్థపరులు చెలగాటమాడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండంలోని రామాపురం వద్ద తిరుపతికి మంచినీటిని సరఫరా చేసేందుకు రామాపురం రిజర్వాయర్‌ను నిర్మించారన్నారు. ఇక్కడకు చుట్టుపక్కల అడవుల నుంచి జింకలు,దుప్పిలు వస్తుంటాయని అయితే కొందరు వన్యప్రాణులు గమనాన్ని గుర్తించిన వారు విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేసి వాటిని చంపి జల్సాలు చేసుకుంటున్నారని వాపోతున్నారు. బత్తినయ్య కోన,కెవిబిపురం మండలంలోని అడవుల నుంచి వన్యప్రాణులు నీటి కోసం వస్తూ తమ ప్రాణాలను బలి ఇచ్చుకుంటున్నాయని కొందరు స్వార్థపరులు జల్సాలు చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కాగా గొల్లపల్లి పరిసరాల్లో కూడా ఇలాగే జరుగుతుందని వారానికి కనీసం ఒక్క జంతువును అయినా బలి ఇచ్చి జల్సాలు చేసుకుంటున్నారని వాపోతున్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తున్నాం... డాక్టర్ మర్దాల రవిబాబు..

రేణిగుంట ఏప్రిల్ 26 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాం లో ఉగ్రవాదులు భారతీయ పర్యాటకులపై జరిపిన కాల్పులను ఖండిస్తున్నామని ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ మర్దాల రవిబాబు అన్నారు. రేణిగుంట మండలం దిగు మల్లవరం గ్రామంలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్ర దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు ఆత్మశాంతి కలగాలని రవిబాబు అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం పక్షాన నిలబడి ఉగ్రవాద ప్రోత్సాహక దేశాల తీరును ఖండిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బొబ్బిలి రెడ్డి, డాక్టర్ కోదండరామిరెడ్డి, రఫీ, షరీఫ్, మస్తాన్, లక్ష్మయ్య, జంగారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్ జన్మదిన వేడుకలు

రేణిగుంట ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేశం జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. రేణిగుంట పంచాయతీ చెందిన పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. పంచాయతీ కార్మికులు, సిబ్బంది, విలేకరులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, రైల్వే విశ్రాంత ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. రేణిగుంట పంచాయతీ కార్యాలయం, రైల్వే విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో సర్పంచులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి మణి, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు, రైల్వే విశ్రాంత ఉద్యోగులు అసం, జయంత్ కుమార్, వెంకటేశ్వర్లు, రంగయ్య, సిపిఎం నాయకులు తులసి రాజన్, తదితరులు ఉన్నారు.

ఉషోదయ పౌండేషన్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి

– డాక్టర్ ధనాశి ఉషారాణి

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేటకు చెందిన ఉషోదయ పౌండేషన్, వెంకి మ్యూజికల్ అకాడమీ హైదరాబాద్‌లో సిటీకల్చరల్ స్టూడియోలో ఆదివారం వివిధ రాష్ట్రాలకు చెందిన గాయకులతో సినీ సంగీత విభావరినీ జరగనుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ధనాశి ఉషారాణి హాజరు కానున్నారు. పోగ్రామ్ ఆర్గనైజేషన్, ప్రముఖ సింగర్ డాక్టర్ ధనాశి ఉషారాణి, వెంకీ చింతల ప్రోగ్రామ్‌ను నిర్వహించనున్నారు. సింగర్స్ అందరిని బెస్ట్ సింగర్‌గా మెమెంటోతో సత్కరించనున్నారని మెమెంటో స్పాన్సర్ సింగర్ డాక్టర్ ధనాశి ఉషారాణి తెలియజేశారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించండి

తొట్టంబేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

జమ్ముకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చంపడం హేయమైన చర్య అని శ్రీకాళహస్తి డివిజన్ జిఎంపి సభ్యులు అన్నారు. శనివారం జి.ఎం.పి సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక పెండ్లిమండపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సమూలంగా నాశనం చేయకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. తీవ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో జిఎంపి సభ్యులు ఏడుకొండలు, శివశంకర్, సురేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలాజీ, వీరయ్య, రాంబాబు, జ్ఞానమ్మ, మాల్యాద్రి, చంద్రశేఖర్, భాష, ఏసి మండల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామోత్సవంలో ప్రసన్న వెంకటేశ్వరుడు



వడమాలపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

అప్పలాయగుంటలో అభయహస్తంతో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి శనివారం సాయంత్రం ఊంజల్‌సేవ, గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించారు. శనివారం వేకువ జామున సుప్రభాతసేవలో స్వామివారిని మేల్కొలిపి అర్చకులు నిత్యకైంకర్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు సర్వదర్శనం చేసుకున్నారు. 3 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారు చిద్విలాసంగా ఊయల ఊగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించి మాడవీధుల్లో విహరించగా భక్తులు ధూపదీప నైవేద్యాలు, నారికేళాలు స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మా బడి ఊరిలోనే ఉండాలి...!

తల్లిదండ్రులు వీడ్కోలు

సత్యవేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: సత్యవేడు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న మోడల్ పాఠశాలైన దళవాయి అగ్రహారం మెయిన్ ప్రాథమిక మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థుల నమోదు కొరకై ప్రచారం ప్రారంభించారు. సత్యవేడు మండల కేంద్రంలోని దళవాయి అగ్రహారం ప్రాథమిక పాఠశాలను మోడల్ పాఠశాలగా ప్రభుత్వం ఎంపికచేయడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేలాయుధం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో అనేక ప్రాంతాల్లో విద్యార్థుల నమోదు కొరకై ఇతర ఉపాధ్యాయులతో కలసి ప్రచారం కొనసాగించారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో జనసాంద్రం అధికంగా ఉన్న గాంధీ విగ్రహ కూడలివద్ద ఆటో మీద శబ్ద యంత్రంతో పాఠశాల యొక్క ప్రత్యేకతలను విద్యార్థులకు నిర్వహించబడుతున్న బోధన ప్రత్యేకతలను వివరిస్తూ తల్లిదండ్రులకు కరపత్రాలు అందించి తమ పిల్లలను మోడల్ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురునాథం, త్యాగరాజులు, భాస్కర్,భాను, శ్రీనివాసులు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ శ్రీలత, రాజేష్, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తిరుపతి రుయా ఆసుపత్రికి పరికరాల వితరణ

భాకరపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

చిన్నగొట్టిగల్లు మండలం చెరువు ముందరపల్లికు చెందిన పుట్టారెడ్డి దమరక నాథ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తిరుపతి రుయా ఆసుపత్రిలో చేరారు. అక్కడ వైద్య నిపుణులు పరీక్షించి ఎముకలు విరిగాయని నిర్ధారించి మరుసటి రోజు వైద్యుల బృందం శస్త్రచికిత్స చేశారు. కోలుకున్న డమరకనాథ రెడ్డి తన మనమడు పుట్టారెడ్డి ధృవ్ పేరున ఆర్థో విభాగానికి, రోగులకు ఉపయోగపడే పరికరాలు కొనుగోలు చేసి కానుకగా ఇచ్చారు. కార్యక్రమంలో డా. మధుసూదన్, డా. వెంకట్, డా. రవిశంకర్, డా. వంశీ యాదవ్, డా. వినయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కేవీబీ పురం,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కేవీబీ పురంలోని జడ్పీ హైస్కూలులో తిరుపతి రష్ ఆస్పత్రి వారిచే ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు ఆరోగ్య వైద్య ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని తిరుపతి రష్ ఆస్పత్రి వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలురకాల జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యసేవలు, ఆపరేషన్‌లు తదితర కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రష్ వైద్యాధికారులు కోరారు.

టాపర్స్‌కు ఎండోమెంట్ స్కాలర్షిప్పు ప్రదానం

తిరుపతి విద్య, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ఎస్వీయూలో ఆచార్య పి గోవిందరాజులు,డాక్టర్ పి ఉషారాణి ప్రారంభించిన ఎండోమెంట్ స్కాలర్షిప్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. వర్సిటీ సేట్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి వీసీ సీహెచ్ అప్పారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ పీజీసెట్-2024లో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు,గణితం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాల నుంచి పీజీ మొదటి సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. మెరిట్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. ఎస్వీయూలో ఆచార్యులుగా పదవీవిరమణ చేసిన ప్రొఫెసర్ గోవిందరాజులు,ఆయన సతీమణి డాక్టర్ పి ఉషా రాణి జ్ఞాపకార్థం స్కాలర్షిప్లను ప్రతిభగల విద్యార్థులకు అందించడం గొప్ప కార్యక్రమమని ప్రశంసించారు. ఈ సందర్భంగా దాత ఆచార్య గోవిందరాజులును ఆయన అభినందించారు. ఏపీపీజీసెట్2024లో టాపర్స్ గా నిలిచి రూ.17,627ల స్కాలర్షిప్ అందుకున్న విద్యార్థులలో అఖిల, దీప్తి, లీలావతి ఉన్నారు. అలాగే పీజీ ఎమ్మెస్సీ మ్యాథ్స్ మొదటి ఏడాదిలో టాపర్స్ గా నిలిచి రూ.8,814ల స్కాలర్షిప్ అందుకున్న వారిలో జేబీ హేమలత, సాయి ప్రమిధ ఉన్నారు. అలాగే అప్లైడ్ మాథ్స్ టాపర్స్ గా నిలిచిన సుమిత్ర,కంప్యూటర్స్లో గోపిక రూ.17,627లు స్కాలర్షిప్ అందుకున్నారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ప్రిన్సిపాల్స్ ఆచార్య కే నరసయ్య,ఆచార్య వి పద్మావతి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో సీపీఆర్‌పై శిక్షణ

తిరుపతి విద్య, ఏప్రిల్ 26 ప్రభాతవార్త పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని నర్సింగ్ కళాశాల, చంద్రగిరి మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో గత రెండురోజులుగా నర్సింగ్ విద్యార్థులకు సీపీఆర్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వర్సిటీలో శనివారం జరిగిన ముగింపు నర్సింగ్ విద్యార్థినులకు, కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్లకు సీపీఆర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. తాము పని చేస్తున్న గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సీపీఆర్పై అవగాహన కల్పించాలని,అత్యవసర సమయాలలో ప్రాణాలను కాపాడుకోవడంలో మెలుకువలు నేర్పాలని నర్సింగి విద్యార్థులకు వైద్యులు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గంగా భవాని,ఎస్వీ వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సునీత, హైదరాబాద్ ఐసీఎంఆర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్లోని క్లినికల్ ఏపీడెమియాలజీ డివిజన్ విభాగాధిపతి డాక్టర్ జేజే బాబు, స్విమ్స్ కార్డియాలజీ ప్రొఫెసర్ వనజాక్షమ్మ, ప్రొఫెసర్ యూవీ ప్రసాద్, డాక్టర్ రోహిత్లుప్తా,డాక్టర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్ లో ఎస్ డి హెచ్ ఆర్ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య ఏప్రిల్ 26 ప్రభాతవార్త స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని ఎస్‌డిహెచ్‌ఆర్ డిగ్రీ,పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో విద్యార్థులు ప్రతిభ చూపి బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డీవీఎస్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ ఎస్ డి హెచ్ ఆర్ విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో 215 మంది ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించారని,ఇంత పెద్ద సంఖ్యలో కొలువులు సాధించడం గర్వంగా ఉందన్నారు. కళాశాలలో కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులు బెంగుళూరు,హైదరాబాద్,చెన్నై వంటి ప్రధాన నగరాలలోని ఎమ్ ఎన్ సి కంపెనీలలో ఉన్నస్థాయి ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను అందించారు. అనంతరం ఆయన ప్రిన్సిపల్ ఉష, అధ్యాపకులతో కలసి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

బాధితుల్ని పరామర్శించిన బృందమ్మ

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను శనివారం శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ తెలుగుదేశం నాయకులు కలసి పరా మర్శించారు. పార్టీకి ఎంతో నమ్మకంగా పని చేసిన యువకుడు మునీంద్రబాబు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆమెతో పాటు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నలరవి, రాంబాబు, ఉమేష్‌రావు,మల్లీశ్వరి, మాజీ కౌన్సిలర్ దుర్గా ప్రసాద్,బాలాజి,ప్రవీణ్ తదితరులున్నారు. అలాగే రహంతుల్లా కుటుంబాన్ని పరామర్శించారు.

ఏడుగంగమ్మలకు బీరువా వితరణ

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మగుడివీధిలోని ఏడుగంగమ్మల ఆలయానికి ఓ భక్తుడు బీరువాను వితరణగా అందించారు. శనివారం సూరిశెట్టి గిరిజా మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో బీరువాను అందించారు. గిరిజా ముత్యాల కాంతమ్మ, గోపాలయ్యల జ్ఞాపకార్థం బీరువాను అందించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగుంగమ్మల ఆలయాన్ని గత ధర్మకర్తల మండలి సారధ్యంలో రూ.40లక్షలతో పునర్నిర్మాణం చేసారు. ఈ ఆలయానికి సూళూరు పేట నియోజకవర్గం మన్నార్‌పోలూరుకు చెందిన సూరిశెట్టి గిరిజా వితరణ అందించారు.

జనసేన సారధ్యంలో మానవహారం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి సారధ్యంలో పహల్గాం ఉగ్రదాడిపై నిరసన,సంతాపంగా అన్నిమతాల వారితో కలసి శనివారం మానవహారం నిర్వహించారు. ఈ సంఘటన మానవత్వంపై దాడిగా అభివర్ణించారు. భారతదేశంలో ఉగ్రవాదానికి చోటు లేదని పాకిస్థాన్ దేశాన్ని ఉగ్రవాద దేశంగా ప్రకటించాలంటూ పలువురు వక్తలు అభివర్ణించారు. ఉగ్రవాదం నశించాలని శాంతి వర్ధిల్లాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలపై దాడి చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. కుమారస్వామి తిప్ప వద్ద నుంచి ర్యాలి ప్రారంభించి నాలుగుమాడవీధుల గుండా సాగి పెండ్లిమండపం వద్ద ఉగ్రవాదుల పటాలను దగ్ధం చేసారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలనిప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో కొట్టె సాయి,లాలూ, పాస్టర్ సుందర్‌రాజ్,కుమార్, మహేష్, గరికపాటి చంద్ర,తలాసి,దండి రాఘవయ్య, చిరంజీవి, రాఘవ, అరిగల వేణుగోపాల్, ప్రతాప్,ఢిల్లిబాబు, లీలాధర్,సురేష్‌బాబు, శేఖర్,దేవా, ముస్లిం నాయకులు లాలూ అబ్దుల్ కలాం, అన్వర్, ముయిద్,అన్వర్, అబీద్, షాజహాన్ పాస్టర్ వెల్ఫెర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఆమ్రోస్, రవిడానియల్, సుందర్‌రాజ్, జీవమణి, జోసెఫ్ కొండయ్య, రపాయల్, రాజేంద్ర ప్రసాద్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బులకు చెన్నై అపోలో ఆధునాతన వైద్యం

– జీవన శైలి వల్లే యుక్త యవస్కులలో గుండె జబ్బులు – అధిక ఎక్స్‌ర్‌సైజ్ వల్ల కూడా హార్ట్‌అటాక్ రావచ్చు – ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయచంద్రారెడ్డి

తిరుపతిరూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: గుండె జబ్బులకు ఆధునాత వైద్యం చెన్నై అపోలో హాస్పిటల్‌లో అందుబాటులో ఉందని ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజీలో బ్రిటిష్ కామన్వెల్త్ స్కాలర్ డాక్టర్ వై.విజయచంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మధ్య కాలంలో యుక్త వయస్కులు గుండె జబ్బులబారిన పడుతున్నారని, జీవనశైలిలో మార్పు ద్వారా హృదయ వ్యాధుల నుండి విముక్తి పొందవచ్చునని తెలిపారు. అధిక ఎక్స్‌ర్‌సైజ్‌లు చేయడం వల్ల కూడా గుండెజబ్బులబారినపడే అవకాశం ఉందన్నారు. హృదయం అనేది నిరంతరాయంగా పని చేసే కండరాల పంపు అని, అది జీవితాన్ని కూడా నిలబెట్టుతుందని తెలిపారు. రక్తనాళాల లైనింగ్ కింద చెడు లేదా ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పేరుకుపోవడం, కాల్షియం నిక్షేపణ, సెల్యూలార్ విస్తరణ, నెక్రోటిక్‌కోర్ ఏర్పడటం మొదలైనవాటితో సహా ప్రతిచర్యల చక్రాన్ని ఏర్పాటు వల్ల బ్లాక్‌లకు కారణమని తెలిపారు. సమాజంలో అందరికి గుండె జబ్బులపై అవగాహన అవసరమని తెలిపారు. సిపిఆర్ గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని తెలిపారు. సమావేశంలో అపోలో జిఎం నాగార్జునరెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పాక్ ప్రేరేపిత లష్కర్‌తోయిబా సంస్థలను అంతం చేయాలి

తిరుపతిరూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పాక్ ప్రేరేపిత సంస్థలైన ఐఎస్ఐ, లష్కర్‌తోయిబా, టిఆర్ ఎఫ్‌లను అంతం చేయాలని సాయినగర్ సర్పంచ్ డివి.రమణ డిమాండ్ చేసారు. పర్యాటకులపై ఉగ్ర వాదుల దాడిని నిరసిస్తూ శనివారం సాయినగర్‌లో పాక్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా డివి.రమణ మాట్లాడుతూ విశ్వశాంతిని కోరుకునే భారతదేశం మంచి తనాన్ని, సహనాన్ని చనువుగా తీసుకుని, పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఆహ్లాదకర వాతావణాన్ని పంచే పహల్గాంలో పర్యాటకులను కాల్చిచంపడం దారుణమని పేర్కొన్నారు. ఇ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి,బాబా విద్యానికేతన్ చైర్మెన్ రమేష్‌బాబు, నారాయణ కాలేజ్ ఏఓ నాగరాజరెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదస్థితిలో ఒకరు మృతి

వెదురుకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

అనుమానస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .... మండలంలోని మారేపల్లె పంచాయితీ పరిధిలోగల మాద్దిలమాను ప్రాజెక్టు సమీపంలోని గుట్ట వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందన్నట్లు చెప్పారు. స్థానికులు జంతువుల మేత కొరకు వెళ్ళగా చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందివున్న సమాచారం పోలీసులకు తెలిపారు. సంఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి, మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతికి రూయా ఆసుపత్రికి తరలించామన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహంను తిరుపతి రూయా మార్చురీకి అప్పగించిన్నట్లు చెప్పారు. సంఘటన పై కేసు నమోదు చేసి చేసిన్నట్లు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో వివరాలు వెలుగు చూడాల్సి ఉంది.

తిరుచ్చి వాహనంపై "దేవేరులతో శ్రీనివాసుడు"

చంద్రగిరి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శని వారం శ్రీనివాసుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై తిరు మాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఔషధ తయారీలో సాంకేతికతను వినియోగించండి..!

ఎస్వీయు రీసెర్చ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ నరశింహ గొల్ల

రామచంద్రాపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: నూతన ఔషధ తయారీలో సాంకేతికతను వినియోగించడం అలవరుచుకోవాలని ఎస్వీయు రీసెర్చ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ నరశింహ గొల్ల అన్నారు. శనివార ం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాలలో ప్రపంచ మేధో సంపత్తి హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) కీలకమన్నారు. ఔషధ తయారీ మరింత సంక్లిష్టంగా మారుతున్నందున వాటి అభివృద్ధికి మరింత కృషి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల అకడమిక్ నిర్వహకుడు లక్ష్మయ్య, అకడమిక్ డైరెక్టర్ శరవణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30 నుంచి సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి మే నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. 30 తేదీ బుధవారం ఉదయం 9 గంట లకు విఘ్నేశ్వర పూజ అభిషేకం, అనంతరం 10 గంటలకు గోపూజ, సాయంత్రం 6 గంటలకు వినాయక స్వామి ఊరేగింపు, 7 గంటలకు వాస్తు శాంతి అంకురార్పణ, మే 1 తేదీ గురువారం 7 గంటలకు స్వామి, అమ్మవార్లకు అభిషేకం, అనంతరం 8 గంటలకు ధ్వజారోహణం, 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు, 2న శుక్రవారం ఉదయం అభిషేకం, రాత్రి యాళి వాహనం, 3న శనివారం రాత్రి హంస వాహనం, 4న ఆదివారం రా

అసాంఘీక కార్యక్రమాలపై డ్రోన్ సహాయంతో నిఘా

-పక్కాగా మోటర్ వెహికల్ యాక్ట్ అమలు
-సైబర్ క్రైమ్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ప్రజల్లో చైతన్యం -నేరసమీక్ష సమావేశంలో ఎస్పీ మణికంఠ

చిత్తూరు టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: సిసి కెమెరాల ఆవశ్యతపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ మణికంఠ చందోలు జిల్లా పోలీసు అధికారులతో శనివారం నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్(సిసిటిఎన్ఎస్) డేటాను తక్షణం, క్రమం తప్పకుండా నవీకరిస్తూ వుండాలన్నారు. ప్రతి మార్పులు సిసిటిఎన్ఎస్ డేటాలో వెంటనే నమోదు చేసి అప్‌డేట్ చేయాలన్నారు. అలాగే అసాంఘీక కార్యకలాపాల అణచివేతకు డ్రోన్‌ల సహాయంతో నిఘా పెంచాలని, ఇప్పటికే సిబ్బందికి డ్రోన్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేర పరిశోధన, శాంతి భద్రతల పరిరక్షణ, భారీ సమావేశాల్లో భద్రతా చర్యలు తీసుకోవడం వంటి విభిన్న దశల్లో డ్రోన్లు ఉపయోగపడుతాయన్నారు. జిల్లాకు మూడు రోజుల డ్రోన్ ట్రైనింగ్ పొందడానికి జిల్లా పోలీసు సెంటరుకు వచ్చిన సిబ్బంది పొందుతున్న శిక్షణను ఎస్పీ పరిశీలించారు. పెండింగ్‌లో వున్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాల దొంగతనం, 174సిఆర్‌పిసి కేసులు, మిస్సింగ్, చీటింగ్, 102సిఆర్‌పిసి, ఐటి యాక్ట్ కేసులు, సైబర్ నేరాలు ఇతర నేరాలపై ఎస్పీ అధికారులతో సమీక్షించారు. అలాగే స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల పరిస్థితులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఎస్పీ ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలని, ప్రతి ఒక్కరు సాంకేతికంగా అవగాహన కలిగి వుండాలని, అజ్ఞాత వ్యక్తుల నుండి వచ్చే సంక్షిప్త సమాచారాలు, మెయిల్స్‌లోని లింకులను ఓపెన్ చేయకుండా తిరస్కరించాలన్నారు. పొరబాటును లింక్‌లను క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలో నగదు మొత్తం మాయం అయ్యే ప్రమాదం వుంటుందన్నారు. అలాగే యాప్ ద్వారా రుణం ఇస్తామని ఫోన్ చేసినా వాటిని తీసుకోకూడదన్నారు. ఫ్రెండీ పోలీసింగ్ విధానం పాటిస్తూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారితనంగా వ్యవహరించాలన్నారు. రాళ్ళబుదుగూరు ఎస్ఐ నరేష్‌కు డిఐ డ్రోన్‌ను ఎస్పీ మణికంఠ చందోలు అందజేశారు. ఈ సమావేశంలో ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

హోంగార్డులు విధుల్లో అప్రమత్తంగా వుండాలి

-కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్

కాణిపాకం,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: కాణిపాకం ఆలయంలో పనిచేసే హోంగార్డులు విధుల్లో అప్రమత్తంగా వుండాలని ఆలయ ఈఓ పెంచల కిషోర్ సూచించారు. కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ఆలయం భద్రతపై ఈఓ పెంచల కిషోర్ శనివారం ఆలయ అధికారులు, హోంగార్డులతో స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో విధులు నిర్వహించే హోంగార్డులు అప్రమత్తంగా వుండాలన్నారు. ఆలయం వద్ద పటిష్ట బందోబస్తుతో వుండాలన్నారు. అలాగే ఆలయం దర్శనార్తం వచ్చే భక్తులు ఆలయంలోనికి ప్రవేశించే ముందు చెక్ పాయింట్ల వద్ద క్షుణ్ణంగా తనికీ చేసి లోనికి అనుమతించాలన్నారు. అలాగే రాత్రి సమయంలో ఆలయ పరిసరాల్లో అనుమానాస్పదంగా కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఆలయంలోనికి ఎంటువంటి బ్యాగులను అనుమతించరాదని ఈఓ పెంచల కిషోర్ సూచించారు. ఈసమావేశంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌యాదవ్ సేవలు యాదవ కులానికి అవసరం

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కుల, మతాలకు అతీతుడు, అందరివాడు అఖిల భారతీయ యాదవ మహాసభ యువజన రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ యంగ్ లీడర్ తిరుపతికి చెందిన శంకర్ యాదవ్ సేవలు యాదవ కులానికి, కూటమికి ఎంతైనా అవసరం అని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ, రాష్ట్ర నేతలు శంకర్ యాదవ్‌ను కొనియాడారు. కపిలతీర్థం రోడ్డులో యాదవ జాతి బిడ్డలు పడుతున్న కష్టనష్టాలపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జాతీయ, రాష్ట్ర నేతలు, పలువురు వక్తలు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టిలో శంకర్ యాదవ్ చోటు దక్కించుకోవడం తమ జాతికే గర్వకారణమన్నారు. తిరుపతి నియోజక వర్గంలోని మొత్తం 50 డివిజన్లకు ఒకే ఒక్కడు టీడీపీ నేత ఆర్.సి మునికృష్ణ కార్పొరేటర్‌గా గెలవడం, ఒకటి కోర్డు పరిధిలో ఉంటే, మరో 48 మంది వైసీపీ కార్పొరేటర్లు గెలవడం అందరికి విధితమే అన్నారు. తన యాదవ కులంలో పుట్టిన ప్రతి యాదవ కుటుంబాన్ని సామాజికం, ఆర్థికం, రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకుని రావాలన్నదే శంకర్ యాదవ్ లక్ష్యం అని అన్నారు. అయితే ఏప్పటికైనా టీడీపీ పార్టీలో కష్టపడ్డవారికి, బీసీలకు న్యాయం జరుగుతుందనే పెద్ద చెప్పడం కొసమెరుపు.

కనులపండువుగా ప్రదౌపదీదేవి పల్లకి సేవ

వెదురుకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీకృష్ణ ద్రౌపదీ దేవి సమేత ధర్మరాజుల ఆలయ 45వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి అందులో భాగంగా నిర్వహించే అమ్మవారి పల్లకి సేవ అత్యంత వైభవంగా కనులపండువుగా నిర్వహించారు. మహా భారతంలో ఉదయం యజ్ఞపూజ, మధ్యాహ్నం హరికథ గానం, సాయంత్రం అమ్మవారికి పల్లకి ప్రదక్షణ సేవలు నిర్వహించారు. అమ్మవారు నాలుగు మాడవిధులలో ఊరేగించారు. భక్తులు మాడవీధులలో ఊరేగుతున్న అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కోలాట భజనలు వైభవంగా పల్లకి సేవ జరిగింది. పల్లకి సేవ కార్యక్రమంకు ఉభయదాతలుగా మొదటి రోజు జ్యోతిష్యులు కామసాని రేవతి నరసింహా రెడ్డి, రెండవ రోజు మాజీ ధర్మకర్త బండి ఉమాపతి రెడ్డివాణిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణా రెడ్డి, కార్యనిర్వహకులు ఆంజనేయులు రెడ్డి, కృష్ణా రెడ్డి, కొండా రెడ్డి,ఆనంద రెడ్డి, రామయ్య, జయరాం, హరినాథ రెడ్డి, నరసింహా రెడ్డి, ప్రకాష్,పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీలో... అడుగు పెడితే పతకాలే!

తిరుపతి క్రీడ, ఏప్రిల్ 26 ప్రభాత వార్త : స్కేటింగ్ పోటీలో అడుగు పెడితే పతకాలు సాధించే దాకా రాదు బంగారు బుల్లోడు జశ్విక్. తిరుపతి శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్కేటింగ్ శిక్షణ పొందుతున్న బి.జశ్విక్. ఇప్పటికే అనేక పథకాలు సాధించి స్కేటింగ్లో తక్కువ నాలుగేండ్ల వయసులోనే పథకాల వేట కొనసాగిస్తున్నాడు. ఇతను చేరి ఆ ఆరు నెలలు కాలేదు. అప్పటికే నాలుగు పథకాలు సాధిం చాడు. తమిళ నాడు, తిరుచిలో జరిగిన జాతీయస్థాయి స్పీడ్ స్కేటింగ్లో ఒక బంగారు పతకం స్థానంలో నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్లో కాంస్య పథకం సాధించాడు. జిల్లా స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్కేటింగ్ సీనియర్ కోచ్ వి.జి. ప్రేమ్‌నాథ్, అసిస్టెంట్ కోచ్. ఎం కావ్య శ్రీ. వీరిద్దరి శిక్షణలో నాలుగేళ్లలోని రాటు తేరి ఇంకా అనేక పథకాలు సాధించాలని శిక్షణ పొందుతున్నాడు.



జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారుల బృందాన్ని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్.

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వినుకొండ సుమాంజలి
బి.టెక్
అసిస్టెంట్ ఇంజనీర్,
రూరల్ వాటర్ సప్లయ్ మరియు శానిటేషన్ డిపార్టుమెంట్,
వాకాడు, తిరుపతి జిల్లా

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎం.విజయలక్ష్మి
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఏపీఎస్పీడీసీఎల్, వాకాడ మండలం
తిరుపతి జిల్లా

ప్రత్యేక అవసరాల పిల్లలను అభినందించిన డీఈవో

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాల పిల్లలు అత్యుత్తమ ప్రతిభ చూపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను శనివారం నారాయణ వనం మండలం పాలమంగళం, పిచ్చాటూరు, తిరుపతి అర్బన్ ఎస్సీజెఎన్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను డీఈవో కోట వెంకట నరేంద్రకుమార్ ప్రత్యేక ప్రతిభ గల పిల్లలను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నెల్లూరు సుధాకర్‌రెడ్డి
తెలుగు రైతు కార్యదర్శి, గూడూరు నియోజకవర్గం, టీడీపీ సీనియర్ నాయకుడు, వాకాడు గ్రామం, తిరుపతిజిల్లా

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పంచాయతీరాజ్ డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం, నాయుడుపేట

విచ్చలవిడిగా సింగిల్ నెంబర్ లాటరీలు!

నాయుడుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : నాయుడుపేటలో సింగిల్ నెంబర్ లాటరీ జూదాలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న సంబంధిత పోలీసులు పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. నాయుడుపేటలో సుమారు అరవై వేలకుపైగా జనాభా కలిగిన పట్టణంలో పోలీసుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం కారణంగా ఏదోఒక ప్రాంతంలో అణునిత్యం చోరీలు,జూదాలు జరుగుతున్నాయి. పట్టణంలోని రాజ గోపాలపురం, బేరిపేట, అగ్రహారపేట, గాంధీ మందిరం, పిచ్చిరెడ్డి తోపు తదితర సెంటర్లులో కొంతమంది నిర్వహకులు అద్దె భవనాలు తీసుకొని సింగిల్ నెంబర్ లాటరీలు,పేకాట,హైటెక్ వ్యభిచారం విచ్చల విడిగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా యువత జూదాలకు అలవాటుపడి సింగిల్ నెంబర్ లాటరీల్లో లక్షలు రూపాయలు పోగొట్టుకొని వీదినపడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నాయుడుపేటలో జరుగుతున్న సింగిల్ నెంబర్ లాటరీలు, జూదాలు, చోరీలు, నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

వార్త దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
జలవనరులశాఖ ఉపకార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం, నాయుడుపేట

కాణిపాకం పుష్కరిణిలో గణనాధునికి కళానివేదన

కాణిపాకం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఆలయపుష్కరిణి వద్ద శనివారం రాత్రి స్వామి వారికి కళానివేదన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా ఆలయంలో దేవాదాయశాఖ ఆదేశాల మేరకు పుష్కరిణి వద్ద కళానివేదన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఆలయ పుష్కరిణి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై బెంగుళూరుకు చెందిన వైష్ణవి నాట్యశాల బృందం, జగ్గయ్యపేటకు చెందిన త్రినేత్ర ఆర్ట్స్ అకాడమి బృందం కూచిపూడి, భరతనాట్యం కళాకారులు సాయంత్రం ఆహ్లాదకర వాతావరణంలో ఇచ్చిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఆలయ ఏఈఓ రవీంద్రబాబు కళాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, ఇన్‌చార్జి సంతానం అర్చకులు తదతరులు పాల్గొన్నారు.

జలవినాయక ఆలయం వద్ద వాహనాల తనిఖీ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించామని నిత్యం తనిఖీలు చేపట్టామని వన్‌టౌన్ సిఐ డి.గోపి వివరించారు. ప్రస్తుతం సెలవుల కారణంగా ఆలయానికి భక్తుల తాకిడి పెరుగుతుందని దాంతో భద్రతతో పాటు తనిఖీలు పెంచామని శనివారం వివరించారు. ఆలయానికి వచ్చే వాహనాల జలవినాయక ఆలయం నుంచి మూడవ నాల్గవ గేటు నాల్గవ గేటు వద్దకు వాహోనాలు వస్తాయి. కాబట్టి ఇక్కడ బిడిటీంతో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు సిఐ గోపి తెలిపారు. ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడి సంఘటన నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో భద్రతను పెంచామని వివరించారు.

వార్త దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.నాగరాజు
ఎస్.ఐ
పెళ్ళకూరు మండలం

వార్త దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
సుమన్ కిషోర్
దంతవైద్యశాల
దర్గారోడ్డు, నాయుడుపేట

నేటి నుంచి 30వ తేది వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ఏప్రిల్ ఆదివారం నుంచి 30వ తేది వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో నరసింహులు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్ నందు సంబంధిత అధికారులతో శనివారం ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జరనున్నాయని చెప్పారు. ఇప్పటికే అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని, అభ్యర్థులకు అవసరమైన అన్ని వసతి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ నుంచి పి.వి నవజ్యోతి సెక్షన్ ఆఫీసర్ (మానిటర్) ఎం. ఆరోగ్యరాణి, సిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వివరాలు : 9105 ఐకాన్ డిజిటల్ జోన్ ఐడిజెడ్ జూపార్కు రోడ్డు, చెర్లోపల్లి గ్రామం, తిరుపతి, తిరుపతి జిల్లా. 1811 శ్రీ రామింజనీరింగ్ కళాశాల, రామిరెడ్డి నగర్, కరకంబాడి రోడ్డు, మంగళం, బి.ఓతిరుపతి జిల్లా.

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జి.అజయ్‌కుమార్
ఎస్.ఐ
దొరవారిసత్రం మండలం

హార్థిక శుభాకాంక్షలు
కోట వెంకట నరేంద్ర కుమార్ గారు
తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి
తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ప్రోత్సాహం, సలహాలు సూచనలతో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారిగా కోట వెంకట నరేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టిన అతి కొద్ది కాలంలోనే జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న ఉప విద్యాశాఖ అధికారులు, అధికార అనధికార సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల మన్ననలను పొందడం అభినందనీయం. అలాగే 2025 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచిన డీఈవో కోట వెంకట నరేంద్ర కుమార్ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ...
తిరుపతి జిల్లా అభిమానులు, శ్రేయోభిలాషులు

రోడ్డు భద్రత గోడ కూలిపోయిందోచ్!

సత్యవేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: సత్యవేడు మండల పరిధిలోని కొత్తమారి కుప్పం పంచాయతీకిచెందిన కోనేటి గట్టు ఎస్టీ కాలనీ వద్ద వినాయకుడి గుడి కోనేరు గోడ కూలిపోవడంతో ఇక్కడ రహదారి ప్రమాదకరంగా మారింది. సత్యవేడు మండల కేంద్రం నుంచి కూతవేత దూరంలో ఉన్న కొత్తమారికుప్పం పంచాయతీకి ముఖ ద్వారం లోనే ఉన్న కోనేటి గట్టు ఎస్టీకాలనీ వద్ద ఉన్న వినాయకుని గుడి కోనేరు గట్టున సత్యవేడు నుంచి శ్రీకాళహస్తి, శ్రీసిటీకి వెళ్లే ప్రమాద రహదారి నిర్మించబడింది. ఈ రహదారి కోనేరు అంచున నిర్మించడంతో కోనేటికి రహదారికి మధ్య గతంలో ఒక తెల్లరాతి గోడను 3 అడుగులు మందంతో సుమారు 20 మీటర్ల పొడవు ఏర్పాటు చేశారు. ఇటీవలీ రహదారిలో వాహనాల రద్దీ, బారి వాహనాలుపెరగడంతో వర్షాకాలంలో గోడ, రోడ్డులోని కాలినడకన భాగం కూడాకూలిపోవడంతో గత కొద్ది కాలంగా ఈ ప్రాంతంలో వాహన ప్రమాదాలు, ద్విచక్రవాహనాల్లో వెళ్లేవారు కొలనులో పడిపోవడం వంటివి ఇక్కడ చోటు చేసుకుంటూ ఉండడంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డు పెట్టి చేతులు దులిపేసుకున్నారు. అయితఏ ఇక్కడ ప్రమాదాలు శరమములు కావడంతో ఇక్కడ ప్రయాణికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఆదమరిస్తే ప్రాణాలకు ఇక్కడ గ్యారంటి లేదు. వెంటనే అధికారులు స్పందించి ఇక్కడ కొలనులోనికి కూలిపోయిన గోడను వెంటనే నిర్మించాలని కోరుతున్నారు.

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సత్యాన్ని రక్షించండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
బిజెపి ప్రభుత్వం తప్పుడు చర్యలకు వ్యతిరేకంగా
సత్యం న్యాయం రక్షణకై కాంగ్రెస్ పార్టీ పోరాటం
సత్యమేవ జయతే
వార్త యజమాన్యం,పాత్రికేయులు, సిబ్బంది,పాఠకులకు
29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తిరుపతి జిల్లా మరియు నగర కాంగ్రెస్ కమిటీ

వివాహిత ఆత్మహత్య !

శాంతిపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రమైన శాంతిపురంలో నివాసం ఉంటున్న సబిత్ర పాత్ర అనే వివాహిత తాము ఉంటున్న ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని తుమ్మిశి కొత్తూరుకు చెందిన సుబ్రమణ్యం (30)కి ఇచ్చాపురం సమీపం గోలపల్లి గ్రామంకు చెందిన బైరాడా పాత్ర కుమార్తె సబిత్ర పాత్రతో వివాహనం అయినట్లు సమాచారం. గత కొంతకాలంగా వీరు శాంతిపురంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. అయితే ఏం జరిగిందో తెలియదు గానీ సబిత్ర పాత్ర ఇంట్లోనే ఉరేసుకుని మృతి చెందింది. ఆమె భర్త వాహనం మరమ్మత్తులకని బయటకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చి తలుపు తడితే తీయకపోగా అనుమానంతో ఇంటి యజమానికి విషయం తెలిపాడు. వారు రాళ్లబూదుగూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి తలుపులు తీయగా సబిత్ర పాత్ర ఉరేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు.మృతదేహాన్ని కుప్పంఆస్పత్రికి పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వన్యప్రాణాలు విలవిల

- ఉచ్చులు, విద్యుత్ వైర్లను వినియోగిస్తున్న వేటగాళ్ళు - గుట్టు చప్పుడు కాకుండా చర్మం, మాంసం విక్రయాలు

పాలసముద్రం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: తమిళనాడు రాష్ట్రం సరిహద్దులో వుండి ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి వున్న పాలసముద్రం మండలంలో వన్యప్రాణాలు విలవిలలాడుతున్నాయి. అటవీ ప్రాంతాల్లోని వన్య ప్రాణులకు రక్షణ కరవు కావడంతో రోజు రోజుకు వన్యప్రాణాలు కనుమరుగు అయ్యే పరిస్థితి నెలకొంది. ధనార్జనే ధ్యేయంగా గ్రామాల్లో వేటగాళ్ళు ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువులను వధిస్తున్నారు. అనంతరం గట్టు చప్పుడు కాకుండా వాటి చర్మం, మాంసంను పట్టణ ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటారు. వనదుర్గాపురం ఎంపియుపి పాఠశాల వెనుక మామిడి తోట సమీపంలోని భూమి యాజమాని, అటవి పందులకు ఉచ్చులు వేయడం జరిగింది. ఇంత జరుగుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.